ప్రదక్షిణ చేస్తూ కుప్పకూలిన భక్తురాలు

బోరబండలో గుర్తు తెలియని మహిళ మృతి

ఆలయ ప్రాంగణంలో కుప్పకూలిన మహిళ

ఎర్రగడ్డ, ఆగస్టు 9: నాగుల పంచమి రోజైన శుక్రవారం నాగదేవత ఆలయంలోని పుట్ట చుట్టూ ప్రదక్షిణ చేస్తూ ఓ మహిళ ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ మహిళను దవాఖానకు తరలించగా.. అప్పటికే ఆమె చనిపోయినట్టు వైద్యులు పేర్కొన్నారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ బస్టాండ్ సమీపంలోని దేవాదాయ శాఖకు చెందిన దేవాలయ ప్రాంగణంలోని శివాలయం పక్కన నాగదేవత గుడి ఉంది. నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే భక్తులు అక్కడ పూజలు మొదలుపెట్టారు. ఉదయం 8 గంటల సమయంలో పుట్ట చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఓ మహిళ (50) ఒక్కసారిగా కుప్పకూలింది. అక్కడున్న అర్చకులు వెంటనే 100, 108కు డయల్ చేసి సమాచారమిచ్చారు. అంబులెన్స్‌లో ఆ మహిళను ఎస్సార్ నగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు ఆ మహిళ చనిపోయినట్లు చెప్పారు. ఆలయ అర్చకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు డీఐ భూపాల్‌గౌడ్ తెలిపారు.

ఫోన్ల ట్యాపింగ్ కేసులో.. బెయిల్ పిటిషన్ల తిరస్కరణ

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో రిమాండ్ ఖైదీలుగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ అధికారి ప్రణీత్‌రావు, టాస్క్ ఫోర్స్ మాజీ అధికారి రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తూ శుక్రవారం 1వ అదనపు జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజులుగా సుదీర్ఘ వాదనల తర్వాత.. జిల్లా కోర్టు తీర్పును వెల్లడించింది. కేసు తీవ్రతను పరిగణలోకి తీసుకోవడం జరిగిందని, విచారణ కీలక దశలో కొనసాగుతున్న నేపథ్యంలో నిందితులకు బెయిల్ మంజూరు చేయడం కుదరదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి కోర్టుకు సమర్పించిన సుప్రీం కోర్టు తీర్పులను, ఆయన చేసిన వాదనలను కోర్టు ఏకీభవించింది. ఈ కేసులోని ఇద్దరు నిందితులు విదేశాల్లో ఉన్నారని, వారి అరెస్టు కోసం రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసినట్లు పీపీ తెలిపారు. కీలక ఆధారాలతో పాటు సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని కోర్టుకు వాదనలు వినిపించారు. జిల్లా కోర్టులో వరుసగా బెయిల్ పిటిషన్లు డిస్మిస్ అవుతున్న నేపథ్యంలో నిందితులు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. చార్జిషీట్‌లో పొందుపర్చిన విధంగా సీడీలు, కీలక సమాచార పత్రాలు ఇవ్వలేదని దాఖలైన పిటిషన్లపై 14న వాదనలు కొనసాగనున్నాయి. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో రాధాకిషన్‌రావుపై నమోదైన మరో కేసులో బెయిల్ మంజూరైతేనే ఆయన విడుదలవుతారు.

ధార్ గ్యాంగ్ సభ్యుడి అరెస్ట్

- సుమారు 2 కిలోల బంగారం స్వాధీనం
- ముంబై నుంచి వెంబడించి చౌటుప్పల్‌లో చోరీ
- ఆరెంజ్ ట్రావెల్ బస్సులే లక్ష్యం
- మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ఆభరణాలను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు, పోలీసు అధికారులు

సిటీబ్యూరో, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): దేశంలోని ప్రధాన నగరాల నుంచి బంగారు ఆభరణాలను సరఫరా చేసే వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని దోపిడీలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్ ధార్ జిల్లాకు చెందిన ధార్ గ్యాంగ్ సభ్యుడిని చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ. 1,26,88,432 విలువైన 1,832 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ముంబైకి చెందిన కునాల్ కొఠారీ ఏడీ జ్యువెలరీస్ అరమ్ మాల్ సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ సంస్థ ముంబైతో పాటు పుణె, ఆంధ్రప్రదేశ్‌లో ఏడీ జ్యువెలరీస్ పేరుతో బంగారు ఆభరణాల దుకాణాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగానే ముంబై నుంచి ఆయా దుకాణాలకు ఆభరణాలు తరచూ సరఫరా అవుతుంటాయి. ఈ నేపథ్యంలో గత నెల 26న ఈ సంస్థలో పనిచేసే పురోహిత్ భరత్ కుమార్‌కు 2.1 కిలోల వివిధ రకాల ఆభరణాలను ఇచ్చి, ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లేందుకు ముంబైలో ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఎక్కించారు. 27న బస్సు చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడెం ప్రాంతానికి చేరుకుంది. భరత్‌కుమార్ అక్కడ టీ తాగేందుకు కిందకు దిగాడు. తిరిగి 20 నిమిషాల్లో బస్సులోకి వచ్చి బ్యాగ్ చూసుకోగా.. అందులో పెట్టిన బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఈ ఘటనపై యజమానికి సమాచారమిచ్చి, చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ముంబై నుంచి వెంబడిస్తూ..

మధ్యప్రదేశ్ ధార్ జిల్లాలోని ధర్మపురి మండలానికి చెందిన అలీఖాన్, అస్లం, సోనీ ఠాకూర్ ఒక గ్యాంగ్. ఈ గ్యాంగ్ ముంబై, పుణె నుంచి బంగారు ఆభరణాలు తరలిస్తున్న వ్యాపారులను టార్గెట్ చేస్తుంది. బస్సులు, రైళ్లలో ప్రయాణించే వారిని లక్ష్యంగా చేసుకొని.. గురి పెడుతారు. ఇందులో భాగంగా ఆరెంజ్ ట్రావెల్‌కు చెందిన బస్సులను ఎక్కువగా టార్గెట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఈ ముఠా సభ్యులు గత నెల 26న భరత్‌కుమార్ బస్సు ఎక్కినప్పటి నుంచి అతడిని వెంబడిస్తూ, నకిలీ నంబర్ ప్లేట్ కారులో వచ్చారు. అవకాశం కోసం ఎదురు చూస్తూ బస్సు వెనుకాలే వచ్చారు. చౌటుప్పల్‌లోకి రాగానే భరత్‌కుమార్ కిందకు దిగడంతో ఈ ముఠా సభ్యులు బస్సులోకి ఎక్కి.. అతడి బ్యాగులో ఉన్న ఆభరణాలను అపహరించారు. దర్యాప్తులో భాగంగా ఈ ముఠాను చౌటుప్పల్ పోలీసులు గుర్తించారు. ముగ్గురు సభ్యులు ఉన్న ఈ ముఠాను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తుండగా.. ప్రధాన నిందితులైన అలీఖాన్, అస్లమ్ పరారయ్యారు. సోనీ ఠాకూర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 1,832 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేసి, పరారైన మిగతా ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ సమావేశంలో భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రవి కిరణ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువతిపై అనుచిత ప్రవర్తన.. ఏఆర్ కానిస్టేబుల్‌పై కేసు

మూసాపేట, ఆగస్టు 9: తాగిన మైకంలో ఓ యువతి పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఏఆర్ కానిస్టేబుల్‌పై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. వివేకానందనగర్‌లో నివసించే యాదయ్య తన ఇంట్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి బాలానగర్ షీ టీమ్స్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న నర్సింగ్‌రావు(36)ను ఆహ్వానించారు. తాగిన మైకంలో యాదయ్య ఇంటికి వెళ్లిన నర్సింగ్‌రావు ఆ ఇంటిలో అద్దెకు ఉన్న యువతితో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆ యువతి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఏఆర్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): వరుసగా రెండోరోజు శుక్రవారం కూడా నాంపల్లి కోర్టుల న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. జనగామకు చెందిన న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ తెలంగాణ ఫెడరేషన్ పిలుపు మేరకు ఆందోళనలు చేపట్టారు. న్యాయవాద దంపతుల తప్పిదం వల్లనే గొడవ జరిగిందని ఏసీపీ వ్యాఖ్యానించడం చట్ట వ్యతిరేకమని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, గోకుల్, కోశాధికారి లడ్డా, సంయుక్త కార్యదర్శి మామిడాల రమేశ్, సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు తిరుపతివర్మ, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది డి.అనంతరఘు, సీనియర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఐఐసీటీ సందర్శన

సిటీబ్యూరో, ఆగస్టు 9(నమస్తే తెలంగాణ): సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల బృందం నగరంలోని ప్రముఖ కెమికల్ రీసెర్చ్ సెంటర్ ఐఐసీటీని శుక్రవారం సందర్శించింది. ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో భాగంగా ఐఐసీటీ లాబోరేటరీలో ఉండే సదుపాయాలు, జరిగే పరిశోధనలు, అందుబాటులోకి తీసుకువచ్చిన బయోగ్యాస్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృందానికి ఐఐసీటీ పరిశోధకులు సెమియో కెమిక్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో జరిగే అధ్యయనాల గురించి ఐఐసీటీ సిబ్బంది వివరించారు.

కాచిగూడ టూ గండి మైసమ్మ రూట్‌లో.. కొత్తగా ఐదు ప్రత్యేక బస్సులు

సిటీబ్యూరో, ఆగస్టు 9(నమస్తే తెలంగాణ): కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి గండి మైసమ్మ వరకు ఐదు కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్టు గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు శుక్రవారం పేర్కొన్నారు. నారాయణగూడ, లక్డీకాపూల్, మూసాపేట్, బాలానగర్, జీడిమెట్ల మీదుగా గండి మైసమ్మ వరకు ప్రయాణించొచ్చని చెప్పారు. కాచిగూడ స్టేషన్ నుంచి ఉదయం 5:15 గంటలకు మొదటి ట్రిప్పు, రాత్రి 9:15 గంటలకు చివరి ట్రిప్ ఉంటుందని తెలిపారు. గండి మైసమ్మ నుంచి ఉదయం 7 గంటలకు, చివరి బస్సు10:55 గంటలకు ఉంటుందని చెప్పారు.

ఇండో బ్రిటిష్ అడ్వాన్స్‌డ్ పెయిన్ క్లినిక్‌కు ఉత్తమ అవార్డు

సిటీబ్యూరో, ఆగస్టు 9(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని ప్రముఖ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్ ఇండో బ్రిటిష్ అడ్వాన్స్‌డ్ పెయిన్ క్లినిక్‌కు టైమ్ నైట్‌వర్క్ ఇండియా హెల్త్ అవార్డుల్లో ప్రతిష్టాత్మక ఆలిండియా బెస్ట్ ఇన్ పెయిన్ మేనేజ్‌మెంట్ అవార్డు వరించింది. ఈ విశిష్ట పురస్కారం పెయిన్ మెడిసిన్ రంగంలో ఇండో- బ్రిటిష్ క్లినిక్ చేసిన విశేష కృషికి, దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతున్న వారికి సమగ్రమైన, ఆధునిక చికిత్సను అందించడంలో గుర్తింపు వచ్చినట్లుగా పెయిన్ క్లినిక్ వ్యవస్థాపకులు డా. విజయ్‌భాస్కర్ బండికట్ల అన్నారు. రోగుల బాధను నియంత్రించడంలో తమ వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అసాధారణమైన నైపుణ్యాలు, పెయిన్ మేనేజ్‌మెంట్‌లో అత్యుత్తమ వైద్య సేవలను అందించడంలో కృషి చేస్తున్న వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. నొప్పి మూల కారణాలను పరిష్కరించడంపై దృష్టి పెట్టడంతోనే దేశంలోనే నొప్పి నివారణలో అగ్రగామిగా ఎదుగుతున్నట్లుగా తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

GOLD FINANCE



★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

TOURS & TRAVELS



★ మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధాం 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తికంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

PLOT FOR SALE

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★ 75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

★ Plot for Sale: 200 Sq.yds., Near Gungal, Yacharam, Ibrahimpatnam. Ph: 8096271424. NT-03347

★ శ్రావణ మాసంలో కొమురవెల్లి చేర్యాలకు దగ్గరలో & గంధమలలో తక్కువ ధరలో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేసుకోండి, తులం బంగారపు ఆభరణం బహుమతిగా తీసుకోండి. సంప్ర: 8919302962 / 7702925337. NT-339544

★ శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★ 800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★ వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ అనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★ TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్, బెంగళూర్ హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్, Available, Ph: 8885731233, 9948033142. NT-326216

LAND FOR SALE

★ LAND For SALE: Acres.8-00 Gts near Ramky & Signature Villas near Tukkuguda. One kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village road.Ph. 9618537642. NT-331659

FLATS FOR SALE

★ Jeedimetla, TSIIC Colony, Shapur Rd, New 2&3 BHK, 1000-1550Sft @ 5500 Per SFT. Gym, Party Area, 100% Vastu, Power Backup Ph: 9989225665, 8790738313. NT-331714

★ Manikonda Opp. panchavati, 4BHK 2500 Sft. Posh classic Duplex Flat, W/F, Ready 2 House warming 9949696866 NT-331715

★ Bowrampet Nr. Pragathinagar Hi-Rise Gated Community 2& 3BHK Flats E/F & W/F sft @ 3,500/- inclu Amenities, 30% Const complete. 9985852227 NT-331715

HOUSE FOR SALE

★ Kompally, Triplex Villa for Sale: Gated Community, Behind NCL Colony, 238 Sq.yds., 5 BHK, 3545 Sft., N/E Facing, Internal Lift @ 3.60 Cr. Cont: 9440631039. NT-332564

REAL ESTATE

★ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

WANTED

jobs Apply Now!

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★ I, KUKKUNOOR DAYANAND S/o Late K. Nagaiah Goud R/o. Flat No. L-703, Apana sarovar Zenith, Nallagandla, Hyd-19. I Changed my Name as KUKUNOOR DAYANAND GOUD as per Aadhar NT-331714

★ I, MADAGOUNI RAJITHA, W/o. M. RAMESH BABU, R/o. H. No: 3-9-69,Road no-10,Central Bank colony, Mansoorabad, L.B.Nagar Hyderabad-500 068 A.P.,In my S.S.C. Memo name was mentioned as M. KAVITHA. In my AADHAAR CARD name was mentioned as MADAGOUNI RAJITHA. Myname was before Marriage "M. KAVITHA" after marriage changed as "MADAGOUNI RAJITHA" NT-339546

★ I, Dunduram Bala Sravani W/o Laxman Singh Thakur, R/o.H.No. 8-7-133/34, Vijaya Rani Nivas, Ghori Nagar, Old Bowenpally, Secunderabad - 500011, Telangana State, have changed my name as Sravani Thakur for all records purpose. NT-98150

★ I, Harika Chilupuri, W/o Srikanth Cherala, R/o H.No. 1-5-585/178, Vajra Enclave, Road No.4/5, Old Alwal, Hyderabad, changed my name to Cherala Srivani for all future purposes. NT-19192

★ I, GAVINI MADHUSUDHAN REDDY S/o. SHESHI REDDY, aged 56 Yrs, H.No. 16-2-754/A/66, APAU Colony, DSNR, Hyd, TG. 500060. Change my 14 yrs aged minor daughter's name from G.DEEPIKA to GAVINI DEEPIKA for all purposes. NT-332572

★ I, Bendram Sudharani W/o Bendram Anji Reddy R/o. H.No. 192, SRK Green Park, Bowrampet, Medchal-Malkajgiri Dist., T.S. My Name in my Son's Bendram Arun Reddy Pass Port was wrongly mentioned as SUDHA MUTHYALA but in my Aadhar Card and Passport my name is mentioned as BENDRAM SUDHARANI. Both Names SUDHA MUTHYALA and BENDRAM SUDHARANI is belongs to one and the same Person Only. NT-339547

★ I, Aruna Mothe, W/o Chiluka Ram Reddy, R/o Plot No.3, Keerthi Homes, Bowrampet, Medchal Dist., T.S. My Name in my Husband's Chiluka Ram Reddy pass port was wrongly mentioned as ARUNA REDDY MOTHE but in my marriage certificate and passport my name is mentioned as ARUNA MOTHE. Both Names ARUNA REDDY MOTHE and ARUNA MOTHE is belongs to one and the same person only. NT-339547

LOST

★ I, Rama Kishore Kumar, S/O. Rama Krishna Kumar, R/o. H. No.180 Old Bowenpally Check post Classy Lines,. Lost my house documents of the property document no: 8931/2021, Lost on 24-07-2024. If anyone found please contact. 9963419567 NT-325784

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (+ 5% GST Extra) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

అత్తాపూర్, పెద్దంబర్‌పేట్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అబిడ్స్, పేట్‌బషీరాబాద్ : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, హయత్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించొద్దు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కామర్స్ సంస్థలో పనిచేసే డెలివరీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. శుక్రవారం రాచకొండ కమిషనరేట్ పరిధిలో స్విగ్గీ, జొమాటో, ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేసే సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. సరైన డ్రైవింగ్ నైపుణ్యం లేకపోవడం, నిద్రలేమి, త్వరగా చేరుకోవాలనే ఆత్రుత, రాంగ్‌రూట్ డ్రైవింగ్, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, వాహనాల కండిషన్ సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పలు సందర్భాల్లో ఆయా సంస్థల్లో పనిచేసే సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తున్నారని తెలిపారు. కేవలం ఉద్యోగులతో సేవలు పొందడమే కాకుండా, వారి ఆరోగ్యం, ప్రాణాలను కాపాడేలా సంస్థలు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రమాదాలకు గురి కాకుండా సేవలు పొందేలా వారిని ఎప్పుడూ అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అరవింద్ బాబు, మనోహర్, శ్రీనివాస్, బిగ్ బాస్కెట్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, డీటీడీసీ, ఓలా, ఉబర్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రేటర్ @31.6 డిగ్రీలు

సిటీబ్యూరో, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): ఆవర్తనం ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా, శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.4 డిగ్రీలు, గాలిలో తేమ 61 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

అమ్మాయిల ఫొటోలను ప్రొఫైల్‌గా పెట్టి..

- మ్యాట్రిమోనీ సైట్‌లో రిజిస్ట్రేషన్ యాప్ సహాయంతో
- యువతిగా గొంతుమారుస్తూ
- అందిన కాడికి దోచుకుంటున్న కేటుగాళ్లు
- ఇద్దరు సైబర్ చీటర్స్‌ను అరెస్ట్ చేసిన రాచకొండ పోలీసులు

నిందితులు సూర్యప్రకాశ్, సతీష్

సిటీబ్యూరో, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): అందమైన అమ్మాయిల ఫొటోలు ప్రొఫైల్‌గా పెట్టి.. వాయిస్ ఛేంజ్ యాప్‌లను ఉపయోగించి పెండ్లి కోసం ప్రయత్నిస్తున్న అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం.. భద్రాది-కొత్తగూడెం జిల్లాకు చెందిన కోమలి సూర్యప్రకాశ్ షేర్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తుంటాడు. గతంలో మ్యాట్రిమోనీ సైట్లలో మోసాలు చేసిన అనుభవం పొందాడు. ఈ నేపథ్యంలోనే తన స్నేహితుడైన సెట్టి సతీశ్‌తో కలిసి మరిన్ని మోసాలు చేయాలని ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా అందమైన అమ్మాయిల ఫొటోలను ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసి, ఆ ఫొటో ప్రొఫైల్‌తో మ్యాట్రిమోనీ సైట్‌లో అమ్మాయిగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. పెండ్లి కోసం ప్రయత్నించే యువకులకు రిక్వెస్ట్ పంపిస్తారు. అమ్మాయి ఫొటో నచ్చడంతో చాలా మంది మాట్లాడేందుకు ప్రయత్నించారు. అయితే, మొదట వాట్సాప్ చాటింగ్‌తో కుటుంబ నేపథ్యం తెలుసుకుంటారు. ఆ తర్వాత ఫొటోలు, ఫ్యామిలీ ఫొటోలు సేకరిస్తారు. ధనికులుగా గుర్తించిన తరువాత వారితో సెంటిమెంట్‌గా మాట్లాడుతూ.. ట్రాప్ చేస్తారు. మాట్లాడాలని అవతలి నుంచి అడిగితే.. అప్పుడు పురుషుల వాయిస్‌ను, యాప్‌ల సహాయంతో స్త్రీగా మార్చి మాట్లాడుతారు. నమ్మకం కుదరగానే ఇంట్లో అమ్మకు, నాన్నకు, తమ్ముడికి బాగోలేదని, ఫీజులు, బిజినెస్ ఇలా రక రకాలుగా డబ్బు కావాలంటూ కోరుతూ.. అందిన కాడికి దోచేస్తుంటారు. డబ్బు కాజేసిన తరువాత సెల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేస్తారు. ఈ తరహా జరిగిన మోసంపై ఓ బాధితుడు రాచకొండ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో బాధితుడి తరహాలో చాలా మందిని మోసపోయినట్టు గుర్తించారు. రాచకొండలో ఇద్దరు, రామగుండం, మహబూబ్‌నగర్, సైబరాబాద్ పరిధిలో ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. 33,68,216 చీటింగ్ చేసినట్లు గుర్తించారు. నిందితులిద్దరిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చామని, ఏసీపీ కరుణాక